






డా. డి. కనకదుర్గ


# బంధనం-బాంధవ్యం

అశాంతిగా పచార్లు చేస్తున్నాడు రఘురాం. చేతులు వెనక్కి కట్టుకుని అటూ ఇటూ తిరుగుతున్న అతని ముఖంలో స్పష్టంగా కనిపిస్తున్న భావం చిరాకు. తిరిగి తిరిగి కాళ్లు నెప్పెట్టి ఒక పక్కకి నుంచుని కిందకి చూశాడు. కార్లు, రిక్షాలు ఉండి ఉండి కనిపిస్తున్నాయి రోడ్డు మీద.

తన ఆలోచనల్లో ఉన్న రఘురాంకి మైథిలి పైకి రావడం తెలియలేదు. వెనక నుంచి వచ్చి భుజం మీద చెయ్యి వేసింది. ఉలిక్కిపడి వెనక్కి తిరిగాడు రఘురాం. గులాబీ రంగు మీద చిన్న ప్రింటున్న సిల్క్ చీర, అదే రంగు కుందన్లు కుట్టిన జాకెట్టు, అయిదడుగుల నాలుగంగుళాల పొడుగు, చక్కటి ఆకృతి, ఆరోగ్యంతో మెరుస్తున్న పచ్చటి మేని ఛాయ, సన్నటి నడుము, శంఖం వంటి మెడ, చిరునవ్వు వల్ల కనిపిస్తున్న చక్కటి పలువరుస.

అప్పుడే కొద్దిగా ముసురుకుంటున్న చీకటి. ఆ సాయం సమయంలో ఎదురుగా ఉన్న అద్భుత సౌందర్యం! ఒక్క క్షణం వివశుడయ్యాడు రఘురాం. ఎప్పటిలాగా రెండు చేతులు చాచి ఆమెని గాఢంగా హృదయానికి హత్తుకోవాలని అనిపించినా నిగ్రహించుకున్నాడు. తన మనస్థితి గుర్తు వచ్చేసరికి, చిరాకు తిరిగి వచ్చేసింది.

''వచ్చిన దగ్గర్నించీ ఏదోలా ఉన్నారు. ఒంట్లో బాగులేదా?'' రఘురాం చెంప మీద తన వల్లటి అరచేయి ఉంచింది. లాలనగా ఉన్న ఆమె కంఠం

గానీ, ప్రేమగా నిమిరిన ఆమె చెయ్యి గానీ అతని విసుగుని తగ్గించలేదు.

''బాగానే ఉంది'' అన్నాడు దూరంగా చూస్తూ.

''మరి? బాంకులో ఏమైనా గొడవైందా? ఎవరినైనా కేకలేసి ఇప్పుడు బాధపడుతున్నారా?'' భర్త ఎంత సున్నిత హృదయుడో తెలిసిన మైథిలి అడిగింది. చిన్నగా నవ్విన ఆమె పలు వరుస తళుక్కుమంది. అతని మోచేతి దగ్గర సుతారంగా పట్టుకుని ''పదండి, కిందకి వెడదాం'' అంది.

''అబ్బ, నాకు విసుగ్గా ఉంది. నువ్వు వెళ్లు మైథిలీ, నేను వస్తాను'' అన్నాడు రఘురాం చెయ్యి విడిపించుకుంటూ.

ఒక్క క్షణం తేరిపార చూసింది భర్త మొహంలోకి మైథిలి. వెంటనే మామూలుగా అయిపోయి ''త్వరగా రండి. పిల్లలు మీ కోసం చూస్తున్నారు భోజనం చెయ్యకుండా'' అని కిందికి వెళ్లిపోయింది.

'ఇదే.. ఇదే ఒళ్లు మండేది మైథిలిలో. తను అంత విసుగ్గా సమాధానం చెబితే కోపం తెచ్చుకోదేం? నన్ను విసుక్కుంటారేం? నేనేం చేశాను అని తిరిగి ఘాటుగా అడగదేం?' నుదురు కొట్టుకున్నాడు రఘురాం.

కాంచన గుర్తు వచ్చింది. రమణ ఎంత అదృష్టవంతుడు! ఆమెలాంటి భార్య. రూపంలో మైథిలితో ఎక్కడా తూగదు. అసలు అందగాడైన రమణ ముందు ఆవిడ వెలవెలా పోతుంది. అయితేనేం ఆవిడలో కావల్సినంత 'ఆడతనం' ఉందనిపిస్తుంది తనకి. ఒక రోజేమయింది? ఎంత రానని మొత్తుకున్నా తనే రమణని హోటల్‌కి లాక్కుపోయి గంటసేపు కూర్చోపెట్టాడు. వాడు ఎంత భయపడ్డాడో!

''ఒరే, ఇవాళ తనని సినిమాకి తీసికెళ్తానని చెప్పాను. లేటుగా వెడితే కోపమొస్తుంది'' అంటూనే ఉన్నాడు.

సహజంగా మొహమాటస్తుడు కనుక తన మీద అభిమానంతో కాదనలేకపోయాడు. హోటల్‌లో ఎనిమిదింటి దాకా కూర్చోపెట్టాడు. వాడితో తనూ వెళ్లాడు వాళ్లింటికి. వెళ్లేటప్పటికి ఇంట్లో అలికిడి లేదు. తన వల్ల ఆలస్యమైందని కాంచనకి నచ్చచెప్దామనుకున్నాడు. రమణ బెడ్‌రూమ్‌లోకి వెళ్లాడు. చాలాసేపటి వరకూ బ్రతిమిలాడుతూనే ఉన్నాడు. హాలులో సోఫాలో కూర్చుని మ్యాగజైన్ చదువుతున్నట్టు నటిస్తూ వాళ్ల మాటలు వింటూనే ఉన్నాడు. అరగంట తర్వాత బయటకు వచ్చిన రమణ మొహం వాడిపోయి ఉంది.

''ఇవాళంతా జాగరణే నాకు. రాత్రంతా బ్రతిమిలాడితే రేపు పొద్దున్న ఇంత తిండి దొరుకుతుంది. అదీ నా అదృష్టం బాగుంటే'' అన్నాడు పేలవంగా నవ్వుతూ.

ఇంటికి వెడుతూ వాళ్లిద్దరి గురించే ఆలోచనలు తనకి. ఇటువంటి అనుభవాలు ఎంత బాగుంటాయి? రమణ బ్రతిమిలాడుతుంటాడు కాబోలు. కోపాలు, బ్రతిమిలాడుకోవడం, మళ్లీ కలవడం, ఎంతైనా బాగుంటుంది! అసలీ రోజు మైథిలీకి కోపం తెప్పించాలని తను ఇంటికి వెళ్లడం లేటు చేశాడు.

గౌతమి ఎక్స్‌ప్రెస్‌లో రెండు రోజులకి తమ ఇంటికి వచ్చిన మైథిలి పిన్ని, బాబాయి ఊరెడుతున్నారు. టైముకి వస్తానని చెప్పి వాళ్లని పంపించటానికి రాకపోతే ఏం చేస్తుందో చూద్దామని రమణని కూడా బలవంతం చేసి ఎనిమిదింటి దాకా కూర్చోబెట్టాడు. అయినా తన వల్ల వాళ్ల మధ్య ఈ రాత్రి కోపం ఉన్నా రేపెంతటి తీపి కలయిక! ఆలోచిస్తూ ఇల్లు చేరాడు రఘురాం. తలుపు తీయగానే కంగారుగా వచ్చింది మైథిలి.

''అబ్బ, వచ్చేశారా! అయిదింటికి వస్తానన్నారు. ఎనిమిది దాటేటప్పటికి కంగారనిపించింది'' అంటూ దగ్గరగా వచ్చి చెయ్యి పట్టుకుంది.

''పిన్ని, బాబాయి వెళ్లిపోయారు. మీకు చెప్పమన్నారు. పక్కింటి అబ్బాయినిచ్చి పంపించాను. బాబు, బేబీ కూడా వెళ్లారు'' మాట్లాడుతూనే లోపలకి వెళ్లి కాఫీ కలుపుకుని వచ్చింది.

''మర్చిపోయాను మైథిలీ. ఒక ఫ్రెండుతో హోటల్‌కు వెళ్లాను. వాళ్ల ప్రయాణం సంగతి గుర్తు లేదు'' అలా అంటే అన్నా కోపం వస్తుందేమో అనుకున్నాడు.

''ఫర్వాలేదులెండి. అర్జెంటు పని ఉండి రాలేకపోయారని రేపు ఫోన్ చేసి చెప్తాను. స్నానం చేస్తారా? నీళ్లు పెట్టనా?'' అంది షర్టు గుండీలు విప్పుతూ.

'ఏమిటి ఈ మనిషి? ఏం చేస్తే మైథిలికి కోపం వస్తుంది' అనుకున్నాడు. ఆమెకి కోపం వచ్చి మూతి ముడుచుకుంటే తను బ్రతిమిలాడి ప్రసన్నురాలిని చేసుకుంటే ఆ అనుభవం ఎంత తియ్యగా ఉంటుంది. ఈ పన్నెండేళ్ల వైవాహిక జీవితంలో మైథిలి బాధపడ్డట్టుగానీ, ఎవరి మీద కోపం తెచ్చుకున్నట్టు గానీ గుర్తు లేదు. ఏదైనా ఉద్యోగంలో చికాకుల్తో తను విసుక్కున్నా ఏమీ అనదు. తను శాంత పడేదాకా మాట్లాడకుండా, తరువాత వచ్చి గుండెలమీద వాలిపోతుంది. పిల్లలిద్దరినీ ఎంత ప్రేమగా పెంచుతుందో అంత క్రమశిక్ష



## డాక్టర్ ప్రీతీజింతా!

ఐపియల్ టోర్నీ నుంచి పంజాబ్ టీమ్‌ని బహిష్కరించిన నేపథ్యంలో ఆ టీమ్ ఓనర్‌గా ఎంతో విషాదంలోవున్న సొట్టబుగ్గల సుందరి ప్రీతీజింతాకి సంతోషాన్ని కలిగించే వార్త ఒకటి వచ్చింది. ఇంగ్లండ్‌కి చెందిన 'యూనివర్శిటీ ఆఫ్ ఈస్ట్‌లండన్' వారు ప్రీతికి గౌరవ డాక్టరేట్‌ని ప్రకటించి 'డాక్టర్ ప్రీతీజింతా'ని చేసారు. 'చదువుకుని తన పేరుకు ముందు ఎలాగూ 'డాక్టర్'ని పెట్టుకోలేకపోయాను. సినిమాల్లో నా కృషికి మెచ్చి ఇప్పుడీ గౌరవ డాక్టరేట్ రావడం నాకెంతో ఆనందాన్నిస్తోంది' అని సంబరపడుతోంది ప్రీతి.

ణిలో ఉంచుతుంది. అమ్మ కోసం ఏమైనా చేస్తారు బాబు, బేబీ. తన ఖర్చుకి అట్టేపెట్టుకుని మిగతా జీతం అంతా మైథిలికే ఇస్తాడు తను. ఇంట్లో, బయట ఏ లోటు తెలియకుండా నడపడమే కాకుండా అందులోంచి సేవ్ చేసిన డబ్బు చిట్టీలు కట్టి అవి రాగానే పిల్లల పేరు మీద బాంకులో ఫిక్స్‌డ్ చేయిస్తుంది. అందరూ తనని చాలా అదృష్ట వంతుడంటారు. బాంకులో ఆఫీసరు ఉద్యోగం, అనుకూలవతియైన భార్య, చక్కటి పిల్లలు.

కానీ నాలుగైదు నెలల నుంచీ తనకి ఏదో అశాంతి... రమణ భార్యని చూసినపుడు మరీ అనిపిస్తుంది. కాంచనైతే ఎదురుగా ఎవరున్నా లక్ష్యం చెయ్యదు. తనున్నప్పుడే ఒకటి రెండుసార్లు 'డియర్' అంటూ రమణ భుజాల మీద చేతులేసి మాట్లాడింది. వాడే మొహమాటపడిపోయాడు. అలాగే రెండు మూడుసార్లు ఇతరులున్నప్పుడు కోపాన్ని కూడా వ్యక్తం చేసింది. వాడు ముడుచుకు పోయాడు. ఏమైనా అటువంటి అనుభవాలుంటేనే జీవితం ఉత్సాహంగా ఉంటుంది.

నెల రోజుల కిందట తనేం చేశాడు? తమ వెడ్డింగ్ డే నాడు మైథిలిని సినిమాకి, డిన్నర్‌కి తీసుకెళ్తానని మాటిచ్చి కావాలనే ఏడయ్యాక ఇంటికెళ్లాడు. పిల్లలిద్దరూ సెలవులకి వాళ్ల అమ్మమ్మగారింటి కెళ్లారు. తను ఇంటికెళ్లేసరికి పక్కమీద బోర్లా పడుకుని ఏదో పుస్తకం చదువు కుంటోంది మైథిలి. అలా తనని చూస్తే మనసాగలేదు తనకి. నల్లగా, ఒత్తుగా నడుం కింద దాకా ఉన్న జడ పక్కకి పడింది. తలలో మల్లెమొగ్గలు విచ్చి వాసనలు వెదజల్లుతున్నాయి. బార్డర్ ఎటాచ్ చేసిన లేత నీలం రంగు చీరు అదే రంగు జాకెట్టు వేసుకుంది. అలికిడికి తలతిప్పి చూసింది. చెంగున లేచించి తనని చూసి. నవ్వింది వెన్నెల జల్లినట్టు. మల్లె మొగ్గలున్నది జడలోనా నోట్లోనా అని పించింది. ఇక నిగ్రహించుకోలేకపోయాడు. ఒక్క అంగలో వెళ్లి రెండు భుజాల మీద చేతులేశాడు.

''సారీ, సినిమా టైమైపోయింది''! అన్నాడు ఏమంటుందో చూద్దాం అని.

''పోనీండి. ఎక్కడైనా హోటల్లో భోజనం చేసి టాంక్ బండ్ మీద కాసేపు కూర్చుని వద్దాం. మీరు రెడీయా? మొహం కడుక్కుని డ్రెస్ మార్చుకుంటారా?'' అంది.

తను మొహం కడుక్కుని వచ్చేటప్పటికి తనకెంతో ఇష్టమైన గ్రే పాంటు, బ్లాక్ చెక్స్ షర్టు పక్క మీద ఉన్నాయి. బట్టలు మార్చుకున్నాడు. గుప్పిడి మూసుకుని వచ్చింది దగ్గరికి.

''ఏమిటి?''

''నోరు తెరవండి'' చిన్న రవ్వలడ్డూ నోట్లో వేసింది.

''మైథిలీ'' అంటూ ఆమెని దగ్గరకు తీసుకున్నాడు తను.

అటువంటి అనుభవాలు జరిగినప్పుడు ఎంతో బాగా అనిపిస్తాయి. కానీ తరువాత తల్చుకుంటే అంత రుచించటం లేదు. ఎప్పుడూ ఇలా ఉండడమేనా? కోపం తెచ్చుకుని తనని ఒక్కసారి సాధించదేం? అది కావాలి, ఇది కావాలి అని అడగడం, ఇవ్వకపోతే మూతి ముడుచుకోవడం చెయ్యదేం మైథిలి అనుకున్నాడు రఘురాం. ఒక సంఘటన గుర్తొచ్చింది.

ఆరేళ్ల కిందట మైథిలి చెల్లెలి పెళ్లయింది. పెళ్లి కుదరగానే చెప్పింది మైథిలి తనొక ఖరీదైన చీర కొనుక్కోవాలని. సరిగ్గా పది రోజులకి తన తండ్రి కాటరాక్ట్ ఆపరేషన్, తరువాత తల్లి జారిపడి తుంటి ఎముక విరిగి, ఆ ఆపరేషన్ చేయించడంతో చాలా ఖర్చయింది. ఏదైనా తెలిసిన కొట్లో అప్పు పెట్టి పట్టుచీర తెచ్చుకోమన్నాడు తను. కానీ మైథిలి అస్సలు ఒప్పుకోలేదు.


''ఒద్దండీ, అప్పు అన్నది లేకుండా ఉండాలని నా ఆశ. అయినా వచ్చే ఏడాది ఇల్లు కట్టుకోవడానికి ఎలాగూ బాంక్‌లో అప్పుతీసుకోక తప్పదు. ఫ్లాట్‌కి మీ బావగారి దగ్గర తీసుకున్న అప్పు తీర్చాకే ఇల్లు కట్టుకుందామనుకున్నది మనశ్శాంతిగా బ్రతుకుదామనే కదా! కిందటి నెలే ఆ అప్పు తీరిపోయింది కదా! పట్టుచీర కోసం మళ్లీ అప్పెందుకండీ? నా పెళ్లిది పెద్ద పట్టుచీర ఉంది కదా. అది కట్టుకుంటా. రిసెప్షన్‌కి అమ్మ పెట్టిన చీర ఎలాగూ ఉంటుంది. అవసరాలకి అప్పులు చెయ్యాలి కానీ ఆనందాలకు వద్దు''

పెళ్లయిన తన స్నేహితులంతా నగల కోసం, చీరల కోసం వాళ్ల భార్యలు ఎలా సతాయిస్తారో చెప్తుంటారు. 'మరి మైథిలేమిటి ఇలాగుంటుంది?' అనుకున్నాడు రఘురాం.

ఈ మూడు, నాలుగు నెలల్లో ఎన్నోసార్లు లేటుగా వెళ్లడమూ, చేస్తానన్న పని చేయకపోవడమూ చేశాడు. కావాలని నిర్లక్ష్యం చూపించాడు.

## శ్రియ ఆశలు!

**తెలుగులో 'డాన్‌శీను'తో హీరోయిన్‌గా మళ్లీ కొత్త క్రేజ్ సంపాదించుకుంటానని ఎంతగానో ఆశించిన శ్రియకి నిరాశే మిగిల్చిందా సినిమా. అయితే తమిళనాట మాత్రం 'రౌదిరం' సినిమా తప్పకుండా తన కెరీర్‌ని మలుపు తిప్పుతుందని గాఢంగా నమ్ముతోందిట. ఎందుకంటే ఈ సినిమాలో ఆమె పాత్ర రొటీన్ తరహాది కాదని, హీరోతో డ్యూయట్ల వరకే పరిమితమైన పాత్ర అసలే కాదని డిఫరెంట్‌గా వుంది కాబట్టి తనకి ఎంతో మేలు జరుగుతుందని ఆశపడుతోంది శ్రియ. ఆమె ఆశలు నెరవేరాలంటే మరో ఐదారు నెలలు ఆగాల్సిందేనట. ఎందుకంటే ఈ సినిమా 2011లోగానీ విడుదల కాదుట.**



కానీ అన్నిటికీ సమాధానం అదే నవ్వు, వెన్నెల విరిసినట్టు, అదే ప్రశాంతత, ఏ బాధా లేనట్టు. ఏం చెయ్యాలో తోచటం లేదు రఘురాంకి. మైథిలి కోపంతో మూతి ముడుచుకుంటే మీకు, మీ పిల్లలకి చాకిరీతో సతమతమైపోతున్నానని విసుక్కుంటే, ఇవాళ పని చెయ్యను, వంట చేసేది లేదని బెదిరిస్తే, తను బ్రతిమిలాడి ప్రసన్నం చేసుకుంటే ఎంత బాగుంటుంది!

ఓ రోజు ప్రొద్దున్న కొంచెం డల్‌గా కనిపించింది మైథిలి. అడిగితే తలకాయ నెప్పని చెప్పి ఒక టాబ్లెట్ వేసుకుంది. పిల్లల్ని స్కూలుకి పంపించింది. తను ఆఫీసుకి వెళ్ళిపోయాడు. బాంక్‌కి వెళ్ళాక ఒక గంటకి ఒళ్లు నెప్పులుగా, కొద్దిగా ఫీవరిష్‌గా అనిపించింది తనకి. సెలవు పెట్టి ఇంటికి వచ్చేశాడు. రాగానే తను చూసిన దృశ్యం మనసు కలిచింది. బట్టలన్నీ నీళ్ల గదిలో వేసుకుని ఉతుకుతోంది మైథిలి.

''అదేమిటి మైథిలీ, తలకాయ నెప్పని ఈ పనేమిటి? భోజనం చేసి కాసేపు పడుకోకపోయావా?''

''ఏం లేదండీ. మూడు రోజులయింది కదా కాంతమ్మ పనికి వచ్చి. బట్టలన్నీ పేరుకుపోయాయి. మళ్లీ పిల్లలకి రేపటికి యూనిఫాంలు కావాలి. ఇవి ఆరాక ఇస్త్రీ కూడా చెయ్యాలి కదా! పదండి. మీరు పడుకోండి, ఇప్పుడే వస్తాను'' అంది.

బట్టలు ఆరేసి వచ్చి పక్కనే పడుకుంది.

''రోజూ ఇదే పని చేయటానికి విసుగ్గా ఉండదా మైథిలీ?''

''రోజూ మీకు ఉద్యోగానికి వెళ్లడం విసుగ్గా ఉండదా?''

''దానికీ దీనికీ పోలికేమిటి?''

''అంతే మరి. అది మీ ఉద్యోగం. ఇది నా ఉద్యోగం'' నవ్వింది.

''మరి నేను తలకాయ నెప్పొస్తే సెలవు పెట్టాను. నువ్వేం చేస్తున్నావు?'' నిష్ఠూరంగా అన్నాడు.

''టాబ్లెట్ వేసుకున్నాక నెప్పి తగ్గిందిలెండి. పోనీ ఇస్త్రీకి సందు చివర లాండ్రీకి పంపిస్తాను. సరేనా? కోపం పోయిందా?'' నవ్వింది. ''అయినా ఇందులో ఒకళ్లని ఉద్ధరించేదేముంది చెప్పండి? మన ఇంటి పనే కదా! ఇష్టమయ్యే చేసుకుంటాం''

''నువ్విలా చేస్తే నాకు గిల్టీగా ఉండదా మైథిలీ. నిన్ను నేను సరిగా చూసుకోవడం లేదనిపిస్తుంది''

''అయ్యో, అంత డీప్‌గా ఆలోచించేదేముంది? చూడండి. భార్య భర్త మధ్యలో ఉండవలసిన అనురాగం దేనిమీద ఆధారపడి ఉంటుందో తెలుసా? పరస్పర నమ్మకం, గౌరవం. ఒకరి ఇష్టాయిష్టాల మీద రెండో వారికి ఇంట్రెస్టు ఉండడం. ఇవి ఉన్నాయన్న నమ్మకం బేసిక్‌గా మనిద్దరి మధ్య ఉన్నాక ఇక చిన్న చిన్న విషయాలు కేర్ చేయడాన్ని గురించి పట్టించుకోవడం ఎందుకు? నా తలకాయ నెప్పి మీరు పట్టించుకోలేదని నేనపార్థం చేసుకోవడం, భోజనం చేస్తారా అని నేనడగలేదని మీరు బాధపడడం ఇలాంటివి సంసారంలో అంత అవసరమా? ఇటువంటి చిన్న విషయాలు పట్టించుకుని అనవసరంగా టైము వేస్టు చేసుకోవడం కంటే అవతల వారి పట్ల అవగాహన పెంచుకోవడం మంచిది కదా! సర్లెండి, మా టీచరు నాన్న ఆవహిస్తుంటారు అప్పుడప్పుడు. కాఫీ కావాలా, తేనా?''

తేవడానికి సిద్ధమైంది మైథిలి.

''ఏమక్కరలేదు. నువ్వు పడుకో''

గువ్వలా ఒదిగి పక్కనే పడుకున్న భార్య మీద చెయ్యేసి పడుకున్నాడు రఘురాం. ఆత్మీయమైన ఆమె స్పర్శతో ఒళ్లు నెప్పులు తగ్గినట్టనిపించింది.

రఘురాంకి అశాంతి మాత్రం తగ్గటం లేదు. చిరాగ్గానే ఉంటోంది. మైథిలి సమక్షంలో రాదు ఆ విసుగు. ఒంటరిగా కూర్చుని తల్చుకుంటే వస్తుంది. 'ఇవాళ ఎలాగైనా తన కోపం చూడాలి' అనుకుంటాడు. కానీ అన్నిటికీ మైథిలి నవ్వే జవాబు. అదే నవ్వు, వెన్నెల విరిసినట్టు, పారిజాతాలు రాలినట్టు, గంభీరంగా సముద్రపు అలలు కదిలినట్టు.

☆ ☆ ☆

రెండు రోజులు బాంకు పని మీద ముంబాయి వెళ్లి వచ్చిన రఘురాంకి పిడుగులాంటి వార్త తెలిసింది. బాంకుకి వెళ్లగానే ముందురోజు రాత్రి రమణ ఆత్మహత్య చేసుకున్నాడని తెలిసింది. అదిరిపోయాడు రఘురాం. వెంటనే రమణ ఇంటికి వెళ్లాడు. నిజమే. రమణ తల్లిదండ్రులు కంటికి మంటికీ ఏకధారగా దుఃఖిస్తున్నారు. కాంచన తల్లిదండ్రులు వచ్చారు.

కాంచన తండ్రి విషాద వదనంతో కూర్చుంటే ఆమె తల్లి మాత్రం పెద్ద గొంతుకతో అల్లుడిని తిడ్తోంది. పెళ్ల



## దీపిక సంబరం

**దీపికా పదుకొనెకి మరో మంచి చాన్స్ లభించింది. 'రేస్-2'లో హీరోయిన్‌గా నటించబోతోంది. 'రేస్' సినిమా సూపర్ హిట్టయ్యాక దీనికి సీక్వెల్ నిర్మించే ప్రయత్నాలు మొదలుపెట్టిన దర్శకనిర్మాతలు సైఫ్ సరసన హీరోయిన్‌గా మొదట ప్రియాంకా చోప్రాని అనుకున్నారు. కానీ కొన్ని కారణాల వల్ల ప్రియాంకను వద్దనుకుని ఇప్పుడు దీపికను ఎంపిక చేసారట., తనకి ఇంత మంచి అవకాశం వచ్చినందుకు దీపిక తెగ సంబరపడుతోందిట.**

యిన దగ్గర్నించీ తన కూతురు సుఖపడింది ఏమీ లేదని, అచ్చట ముచ్చట తీర్చకుండా బాధలు పెట్టాడనీ, చివరికి తన కూతురి జీవితం నాశనం చేశాడనీ రమణని విమర్శిస్తోంది. చుట్టాలెవరూ ఆవిడని ఆపడానికీ, కనీసం దగ్గరకు వెళ్లడానికీ ధైర్యం చేయటం లేదు.

బోర్డింగ్ స్కూల్లో ఉన్న రమణ కొడుకులిద్దర్నీ తీసుకువచ్చారు. శోకానికి మారుపేరులా ఉన్న ఆ ఇంటి వాతావరణం చూస్తే రఘురాంకి జీవితంలో మొట్టమొదటిసారి చావంటే భయం కలిగింది. బిక్కుబిక్కుమంటూ చూస్తున్న రమణ కొడుకులిద్దర్నీ చూస్తుంటే కడుపులో కలచివేసినట్టయింది. రమణ మీద మొదటిసారి కోపం, అసహ్యం కలగాలి.

ఆ మర్నాడు రఘురాం పేర ఇంటికి ఒక రిజిస్టర్డు లెటరు వచ్చింది. తెరచి చూసిన అతను కింద రమణ సంతకం చూసి అదిరిపడ్డాడు. మంచం మీద కూలబడి గబగబా ఉత్తరం చదవడం మొదలుపెట్టాడు.

''ప్రియమైన రఘూ-

ఈ ఉత్తరం నీకు చేరేటప్పటికి నేను మీ ఎదుట ఉండను. మీ అందరికీ నా మీద అసహ్యంగానూ, కోపంగానూ ఉండచ్చు. కానీ రఘూ, ఇప్పటి దాకా ఎవరికీ చెప్పుకోలేని నా బాధ కనీసం నీ ఒక్కడికైనా చెప్పాలని నాకనిపించింది. నువ్వైనా అర్థం చేసుకుని నన్ను క్షమిస్తావని ఆశిస్తున్నాను.


రఘూ, పై నుంచి చూస్తే నా జీవితంలో ఎవరికీ ఏ లోపమూ కనిపించదు. బాంక్‌లో సీనియర్ ఆఫీసర్ ఉద్యోగం, అందమైన భార్య, ఇద్దరు కొడుకులు. నిజానికి నాకు చెప్పుకోదగిన ఆర్థిక ఇబ్బందులూ లేవు. అప్పుడప్పుడు కాంచనని ప్రసన్నం చేసుకోటానికి నేను తనకిచ్చే తాహతు మించిన కానుకలు తప్ప. రఘూ, ఏ మగవాడైనా సంసారంలో ఏమాశిస్తాడు? తన భార్యతో సుఖపడాలని కదూ! మరి చీటికీ మాటికీ అలిగి, ఇవతలి వాళ్లని వేధిస్తే ఎలా భరించేది? అది ఎంత స్వార్థం అంటే నేను మాటలతో చెప్పలేను. ప్రతిదానికీ మూతి ముడుచుకుని ఉండడం, తనకి నచ్చని పని చిన్నదైనా, పెద్దదైనా సరే సాధించడం. ఆ మగవాడు ఇంక సుఖపడేదేమిటి చెప్పు. పెళ్లయి పధ్నాలుగేళ్లయినా కూడా బెదిరింపులు, బ్రతిమిలాడుకోవడాలూ ఈ స్టేజీ దాటనిదీ ఒక దాంపత్యమేనా? కాంచనకేం తక్కువ చేశాను? తను అడగడం తరువాయి, ఏ వస్తువైనా కొనేవాడిని. ఆఖరికి తను చెయ్యలేనంటే పిల్లల్ని కూడా బోర్డింగ్ స్కూలుకి పంపేశానే. అప్పుడు నా మనసెంత కొట్టుకుందో తెలుసా రఘూ! కనీసం పదహారు, పెద్దనిమిది ఏళ్లొచ్చేదాకానైనా కంటికి రెప్పలా కాచి వాళ్లకి ప్రేమ పంచవలసిన తండ్రిని, వాళ్లకి ఆరేళ్లు నిండకుండా బోర్డింగ్ స్కూలుకి పంపేశాను. ఎందుకు? నన్ను పెళ్లి చేసుకున్న కాంచనని కష్టపెట్టకూడదని, తన మాట కాదనకూడదనేగా! మా నాన్నగారు ఎక్కువ చదువుకోలేదు. అయినా ఒక్క స్కేలైనా, రబ్బరయినా ఆయన తోటి తీసికెళ్లి కొనిపెట్టేవారు. వచ్చేటప్పుడు దారిలో చిక్కీలు, బిళ్లలు కొని పెట్టేవారు. ఎంతో చిన్న సంఘటనలు. అవి నన్ను ఎంత సంతోషపెట్టేవో తెలుసా రఘూ! అలా నాన్నతో బజారు వెళ్లినప్పుడు పండగలా ఉండేది. అలాంటిది నేను వారానికి ఒక్కసారయినా పిల్లలిద్దరినీ బయటకు తీసుకెళ్లి వారికి కావల్సిన వస్తువులు కొని వాళ్ల సంతోషం చూడాలనుకోవడం తీరని కోరికగా మిగలాలా రఘు? ఇంక ఎందుకీ బ్రతుకు? బాంధవ్యాలు కాపాడుకోలేక మిషన్లలాగా పనిచేసి ఇంకా ఇంకా డబ్బు సంపాదనకేనా? మనకి ఎ.టి.ఎమ్. డబ్బాలకి తేడా ఏమిటిరా?

చిన్నచిన్న విషయాలు వదిలేయి. సిగ్గు విడిచి నీతో అన్నీ చెప్పాలనుకుంటున్నాను. అతి చిన్న విషయాలకి కోపం తెచ్చుకుని ఆ రాత్రి నన్ను ఒంటి మీద చెయ్యి వెయ్యనివ్వదు. ఇది ఒక్క రాత్రి అనుభవం కాదు. ఎన్నో రాత్రులు. అసలు మేం గడిపిన వాటిల్లో అటువంటి రాత్రులే ఎక్కువ. నా ఒక్కగానొక్క అక్క ఏడాదికి ఒకసారి నాలుగు రోజులకి వస్తే కోపం, మూడు నెల్లకో, ఆరు నెల్లకో ఒకసారి మా అమ్మానాన్న ఏ మెడికల్ చెకప్‌కో వస్తే కోపం. ఎవ్వరూ వద్దు బాగా పైసలు సంపాదించాలి. అంతా మనమే అనుభవించాలి. ఏ సాయం ఎవరికీ చెయ్యొద్దు. చెదపురుగుల్లా మనం బతకడమొకటే పరమార్థమా, చెప్పు!

అటువంటి బ్రతుకు కూడా బాగుంటుందేమో వేరే టెన్షన్లు లేకపోతే. నాకు మాత్రం అంత అదృష్టం లేదు. ప్రొద్దున్నే లేచేటప్పటికి ఇంట్లో పరిస్థితి ఎలా ఉంటుందో తెలీదు. బ్రేక్‌ఫాస్ట్ కూడా ఉంటుందో లేదో తెలియదు. ఎన్నోసార్లు తను లేవకుండా పడుకుంటే రాత్రి మిగిలిన అన్నంలో పెరుగేసుకుని తినడం అవుతుంది. తను త్వరగా లేచి బ్రేక్‌ఫాస్ట్ బాగా చేసిందంటే ఆ రోజు ఏదో టెండర్ పెడుతోందన్న సూచన. సాయంత్రం ఇంటికెళ్లేటప్పటికి పరిస్థితి ఎలా ఉంటుందో అనూహ్యం. తను ఇంట్లో ఉంటుందో ఉండదో తెలియదు. ఏ రోజూ ఇంట్లో డిన్నర్ చేస్తామో చేయమో తెలి

## లక్కీ మంజరి

**తెలుగులో 'సిద్దు ఫ్రం సికాకుళం' సినిమాతో పరిచయమైన మంజరి ఫడ్నీస్ ఆ తర్వాత 'శుభప్రదం'లో నటించింది. రెండు చిత్రాలూ ఆశించిన విజయం సాధించకపోయినా మంజరి మీద మాత్రం సినీరంగం దృష్టి పడింది. ముఖ్యంగా ఆమెలో జయప్రద పోలికలు ఎక్కువగా వున్నాయని చాలామంది భావిస్తున్నారు. సడన్‌గా చూస్తే జూనియర్ జయప్రదలా కనిపించే మంజరికి జూనియర్ ఎన్టీఆర్‌తో నటించే చాన్స్ వచ్చిందిప్పుడు. 'శక్తి' సినిమాలో ఇలియానా హీరోయిన్. అయితే మరో హీరోయిన్‌గా మంజరి కూడా నటించబోతున్నట్టు టాలీవుడ్ వార్తలు చెబుతున్నాయి.**



యదు. ఒక్కోసారి తను హోటల్‌లోనో, వాళ్ల అమ్మగారి ఇంట్లోనో తినేసి వస్తే ఇంక నా సంగతి అంతే. నేను తిన్నానా లేదా అన్నది తన బాధ్యత అనుకోదు రఘూ. భార్య భర్త కలిసి ఉండడం కేవలం శారీరక సుఖం కోసమేనా? మానసిక బంధం అంటూ ఉండక్కరలేదా? అస్సలు అర్థం కాని మనిషి నా భార్య.

ఒకసారి ఏం చేశానో తెలుసా? తిక్కపుట్టి ఇంట్లోంచి బయటకు వెళ్లిపోయాను. రాత్రి పదకొండు గంటలకి. నిజంగా ఏమనుకుని వెళ్లానో చెప్పనా? ఎప్పుడూ కలలో కూడా చెయ్యాలనుకోని పని చెయ్యాలనుకున్నాను. ఎవరైనా ఆడదాని దగ్గరకు వెడదామనుకున్నాను. డబ్బు తీసుకునైనాసరే. నన్ను మగవాడిగా గౌరవించి, ఆహ్వానించే ఆడదాని దగ్గరకు వెళ్లాలనుకున్నాను. ఎప్పుడూ తప్పదన్నట్టో, నాకు ఉపకారం చేస్తున్నట్టో, ఉదారంగా తన శరీరం నాకు ఇస్తున్నట్టో అదీ తనకే రకమైన కోపం లేనప్పుడు- ప్రవర్తించే ఆడదాన్ని ఎన్నాళ్లు ప్రేమించను రఘూ? రోజంతా పడిన టెన్షన్లు మరిచిపోయి, సంతోషంగా, సరదాగా సరసమైన అనుభవాలు పంచుకోవలసిన ఆ సమయంలో కూడా అహంకారం, స్వార్థం కనిపిస్తే బ్లాక్‌మెయిల్, సాధింపులు ఎదురైతే అది బంధనమా, బంధమా? చెప్పు రఘూ!

పధ్నాలుగేళ్లు భరించాను. ఇక నా వల్ల కాదు. ఈ నరకం నేను భరించలేను. అలా అని నాకై నేను స్వర్గాన్ని సృష్టించుకోలేనని బయటకు వెళ్లిన ఆ రాత్రి తెలుసుకున్నాను. కోపంలో బయటకు వెళ్లినా, ఓ గంట నాలుగు రోడ్లూ తిరిగి ఇంటికి వచ్చేసిన చాతకాని వాణ్ని, నేనెక్కడ సుఖం వెతుక్కోగలను రఘూ?

ఇక నా బాధ్యతలు. నా పిల్లలకేం లోటు లేదు. మా నాన్నకి నేనొక్కడ్నే సంతానం కనుక నా ఆస్తి పిల్లలిద్దరికీ చదువులకి సరిపోతుంది. ఆస్తే కాదు, నేను లేకపోతే మా నాన్న, అమ్మ నా పిల్లలకి పుష్కలంగా ప్రేమ పంచగలరు. వారి తరువాత మా అక్కయ్య ఉంది. ఆవిడ ఎంత ప్రేమమూర్తి అంటే, మేం కూడా నెలకొకసారి హాస్టలుకి వెళ్లి పిల్లలని చూసి వస్తాం. తను మాత్రం ప్రతి వారం ఏదైనా స్వీటు చేసుకుని వెళ్లి పిల్లలకి తినిపించి వస్తుంది. కాంచన వల్ల వాళ్లు దూరంగా ఉంటున్నారు గానీ, ప్రేమ లేక కాదు. కాంచనకి ఎలాగూ పిల్లలని చూసే ఓపిక లేదు. మా ఇద్దరి మధ్య సంబంధం చెడగొట్టకూడదని మా వాళ్లు దూరంగా ఉన్నారు కానీ, లేకపోతే ఏం చెయ్యాలో అది చేస్తారన్న ధైర్యం నాకుంది.

ఇక అసలు సంగతికి వస్తున్నాను. మాకున్న 20 ఎకరాల పొలం కొంటామని పది రోజుల క్రితం ఎవరో వచ్చారని నాన్న ఫోన్ చేశారు. ఇక అప్పటి నుంచీ నాకొచ్చిన డబ్బంతా తన అక్కౌంట్‌లో వేయాలని కాంచన పట్టుబడుతోంది. అలా నేను చేయకపోతే పుట్టింటికి వెళ్లిపోతానంటోంది. అది ఉత్తి బెదిరింపు కాదనీ, తను పంతం నెగ్గించుకోవటానికి అన్నంత పనీ చేస్తుందనీ నాకు తెలుసు. అందుకే నాన్నకి కూడా ఒక రిజిస్టర్డు లెటరు పంపుతున్నాను. ఒకవేళ నా వాటా డబ్బులుగా ఇవ్వదలుచుకుంటే అవి పిల్లల పేరు మీద వాళ్లు మేజర్లయ్యేదాకా ఫిక్స్‌డ్ చేయమనీ, వాళ్లు కోరుకున్న చదువులు చెప్పించమనీ. ఇక కాంచన సంగతి... తన పేరు మీద బాంకులో పది లక్షలున్నాయి. నేను తనకి చేయించిన నగలున్నాయి. నాకొచ్చే డబ్బులన్నీ బాంకు వాళ్లు తనకే ఇస్తారు పిల్లలు మైనర్లు కాబట్టి. తనకిష్టమైనట్టు, ఇష్టమైన రీతిలో జీవితం సాగించవచ్చును. (గ్రాడ్యుయేట్ కనుక ఉద్యోగం చేయొచ్చు). లేకపోతే ఇప్పటిలాగే ఏమీ చేయకుండా, ఎవ్వరూ అక్కరలేకుండా బ్రతకవచ్చు.

ఇక ఇంతకు మించి నేను ఎవరికీ ఏమీ చేయలేని అసమర్థుడిని రఘూ. నాకే నేను ఏమీ చేసుకోలేకపోయాను. మనిషిగా, మగవాడిగా, తండ్రిగా, కొడుకుగా, తమ్ముడిగా నా వ్యక్తిత్వం నిలుపుకోలేకపోయాను. కాంచనలాంటి ఆడదాని ముందు ఇంకో మగవాడైతే ఏం చేసి మొగుడుగా నిలబడి ఉండేవాడో కానీ, నాకైతే అది చాతకాలేదు.

నీలాంటి స్నేహితులకి మాత్రం నా మరణం తీరని దుఃఖం కలిగిస్తుందని నాకు తెలుసు. అందుకు నన్ను మనసారా క్షమించండి. చెల్లాయికి, బాబు, బేబీకి నా ఆశీస్సులు. ఎక్కడున్నా సదా నీ వాడినే.

ప్రేమతో
రమణ''

ఉత్తరం పూర్తిచేసిన రఘురాం కళ్లల్లో నీళ్లు నిలిచాయి. చెప్పలేని బాధతో గుండె మెలిపెట్టినట్టయింది. అప్పుడే తన మైథిలి విలువా తెలిసి వచ్చినట్లయింది.

అప్పుడే గదిలోకి వచ్చిన మైథిలి అతని ముఖం చూసి కంగారుగా దగ్గరకి వచ్చింది. మెల్లిగా తల నిమురుతూ ''ఏమైందీ, ఎక్కడి నుంచీ ఉత్తరం?'' అంది లాలనగా.

ఎదురుగా దగ్గరగా నిల్చున్న మైథిలి చేతిలో ఉత్తరం పెట్టి ఆమె నడుం చుట్టూ చేతులు వేసి ఆమె గుండెల్లో తలదాచుకున్నాడు రఘురాం.

☆



# మళ్లీ గొడవలు?

**కరీనా కపూర్ అక్క, మాజీ హీరోయిన్ 'కరిష్మాకపూర్' వైవాహిక జీవితంలో మళ్లీ గొడవలు మొదలయ్యాయని బాలీవుడ్ హాట్ న్యూస్. ఢిల్లీకి చెందిన వ్యాపారవేత్త సంజయ్ కపూర్‌తో కరిష్మా వివాహం దాదాపు ఏడెనిమిదేళ్ల క్రితం జరిగింది. ఇద్దరికీ ఇద్దరు పిల్లలు. ఆరంభంలో వారి మధ్య వచ్చిన గొడవల్ని పెద్దలు సరిచేసి ఒకటి చేశారు. కానీ తాజాగా కరిష్మా తిరిగి సినిమాల్లో నటించేందుకు బరువు తగ్గి రెడీ అవుతున్న సమయంలో భార్యాభర్తల మధ్య మనస్పర్థలు వచ్చినట్లు చెబుతున్నారు. కరిష్మా తిరిగి సినిమాల్లో నటించడం సంజయ్‌కి ఇష్టం లేదనీ, ఇదే వారి మధ్య వివాదానికి కారణమవుతోందనీ ఓ వార్త. మరి ఏం జరుగుతుందో కాలమే జవాబు చెప్పాలి.**